సాక్షి
వికారాబాద్
సోమవారం, 13, మార్చి, 2023



వీరశైవులంతా ఐక్యంగా ఉండాలి

వీరశైవులంతా ఐక్యంగా ఉండి సమాజాన్ని బలోపేతం చేయాలని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కల్లపల్లి రాచప్ప అన్నారు. 8లో▸



బండి సంజయ్‌ను అరెస్టు చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయాలని కౌన్సిలర్ మధుయాదవ్ డిమాండ్ చేశారు. 9లో▸



అసంపూర్తిగా ఆదర్శ వసతిగృహం

బంట్వారంలో మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నది. పనులు ముందుకు సాగడంలేదు. 9లో▸

న్యూస్‌రీల్

భయపడకండి.. అండగా ఉంటాం

మురళీకృష్ణగౌడ్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భరోసా



కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన మురళీకృష్ణగౌడ్

తాండూరు: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదారాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రిని రాష్ట్ర నేతలతో కలిసి మురళీకృష్ణగౌడ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళీకృష్ణగౌడ్‌ను అమిత్ షాకు పరిచయం చేశారు. మురళీపై ఇటీవల జరిగిన సంఘటనలపై హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అమిత్ షా స్పందించి 'మురళీకృష్ణాజీ డర్నేకా నహీహై.. బీజేపీ ఆప్ కా సాత్ హై' అంటూ భరోసా ఇచ్చారు.

విద్యారత్న అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్, రమేశ్‌బాబు

కొడంగల్: మండల పరిధిలో ఇద్దరు విద్యారత్న అవార్డులు అందుకున్నారు. ఏపీ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారత్న అవార్డులను ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరానికి గానూ విద్యారత్న జాతీయ నేషనల్ అవార్డులను స్వేరో జిల్లా అధికార ప్రతినిధి ఎరన్‌పల్లి శ్రీనివాస్, కొడంగల్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబు అందుకున్నారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే భావజాలంతో పనిచేసినందుకు ఈ అవార్డులను అందజేసినట్లు వారు తెలిపారు. అవార్డులు పొందిన వారిని పలువురు అభినందించారు.

కనులపండువగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం



ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

పరిగి: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో రేణుకా ఎల్లమ్మ కల్యాణం కనులపండువగా జరిగింది. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ పాండురంగాచారి ఆధ్వర్యంలో జాతీయ మహోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తితోనే ముక్తి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, జెడ్పీటీసీ హరిప్రియ, నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్‌రెడ్డి, వెంకటయ్య , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ బోధించేందుకు అతిథి అధ్యాపకులు (గెస్ట్ ఫ్యాకల్టీ) కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రకాశ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పీజీలో 55 శాతం ఉన్న వాళ్లు అర్హులని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఎంఫిల్, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. బోధన అనుభవం ఉన్నవాళ్లు సంబంధిత సర్టిఫికెట్లను జత పరిచి కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 17 వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు.

సర్వం సిద్ధం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడే

- ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా 18 పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 1,936 మంది ఓటర్లు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్: ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి జరగనున్న ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి- మహబూబ్‌నగర్- హైదరాబాద్ పరిధిలోని ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం పోలింగ్ జరుగుతుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కలెక్టరేట్‌లో ఆదివారం ప్రిసైడింగ్ అధికారులకు, సిబ్బందికి సామగ్రి అందజేశారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్లారు. మిగతా ఎన్నికలన్నింటికీ పీఓలు, ఏపీఓలుగా ఉపాధ్యాయులు ఉండేవారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులే ఓటర్లు కావటంతో ఎన్నికల విధులు రెవెన్యూ, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ఇతర శాఖలకు అప్పగించారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకు పోలింగ్ జరుగనుంది. జిల్లాలో 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. మండలాల్లో ఒకటి చొప్పున, వికారాబాద్‌లో ఓటర్లు అధికంగా ఉన్నందున రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 1936 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి..

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ ఉద్యోగులను ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సందర్భంగా ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బందికి పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలు చేశారు. పోలింగ్ సమయంలో ఏవైనా సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఎన్నిక జరుగుతుందని చెప్పారు. సమావేశంలో డీఆర్‌ఓ అశోక్‌కుమార్, జెడ్పీ సీఈఓ జానకీరెడ్డి, డీపీఓ తరుణ్‌కుమార్, డీఈఓ రేణుక పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ

కలెక్టరేట్‌లోనే కౌంటర్లను ఏర్పాటుచేసి పోలింగ్ సామగ్రిని ఆదివారం అందజేశారు. అధికారులు, సిబ్బందికి ఇప్పటికే రెండుసార్లు శిక్షణ అందజేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం రాత్రివరకు సామగ్రిని తిరిగి ఇక్కడే అందజేసే విధంగా రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటుచేశారు. ఇక్కడి నుంచి పోలింగ్ సామగ్రిని హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ స్ట్రాంగ్‌రూంకు తరలిస్తారు.

భారీ బందోబస్తు

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. పోలింగ్ సామగ్రిని పోలీసు ఎస్కార్ట్‌తో ఆయా కేంద్రాలకు తరలించారు. ముగ్గురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, 18 మంది ఎస్‌ఐలు, 120 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. అదే విధంగా మొబైల్‌టీంలు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ టీంలను ఏర్పాటు చేశారు. ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్‌లు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తాయి. పోలీసు బందోబస్తును జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్ పర్యవేక్షిస్తున్నారు.

నేటి ప్రజావాణి రద్దు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో రెవెన్యూ, కలెక్టరేట్ యంత్రాంగం మొత్తం ఆ విధుల్లో పాల్గొననున్నారు. ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ నారాయణరెడ్డి ప్రకటించారు. వచ్చే వారం యథాతథంగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు.



ఎన్నికల విధులకు వెళ్తున్న ఉద్యోగులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ



బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల విధులకు తరలివెళ్తున్న సిబ్బంది

గందరగోళంగా ఓటరు జాబితా

వికారాబాద్ అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా గందరగోళంగా మారింది. దీంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రైవేటు డిగ్రీ, ఇంటర్మీడియెట్ కళాశాలలకు చెందిన చాలా మంది అధ్యాపకులు తమకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు ఉందని ఇన్నాళ్లు భావించారు. కానీ అత్యధిక మంది పేర్లు జాబితా నుంచి తొలగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విచిత్రమేమిటంటే ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తరఫున ఆయా సంఘాల నాయకులు వీరికి ఓటరు స్లిపులను సైతం పంపిణీ చేశారు. అధికారికంగా ఇచ్చిన ఓటరు జాబితాలో చాలా పేర్లు తొలగించారు. దీంతో అర్హులైన అధ్యాపకులు నిరాశకు గురయ్యారు. ఓట్ల తొలగింపుపై అధికారులు కనీస సమాచారం ఇవ్వకపోవడం తమ హక్కులకు భంగం కలిగించినట్లేనని అంటున్నారు. ఒకే డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది ఒకే ఫార్మెట్‌లో దరఖాస్తు చేసుకుంటే ఆరుగురి పేర్లు తొలగించి ఇద్దరికి ఓటు హక్కు కల్పించారని వాపోయారు. పొరపాటు జరిగి ఉంటే అందరివి తొలగించాలి కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఓటరు జాబితా తయారీలో అధికారులు పారదర్శకత పాటించలేదని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్రంలో 43 ఓట్లు కోల్పోయినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఓటరు జాబితాలో పేరు ఉన్న వాళ్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.



ప్రస్తుతం అధికారులు ఇచ్చిన ఓటరు జాబితాలో డిలీట్ చేసి ఉన్న పేరు

'హెల్త్ కార్డులు ఇవ్వాల్సిందే'

కొడంగల్: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం హెల్త్‌కార్డులు ఇవ్వాలని స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు ఐనన్‌పల్లి చిన్న వెంకటయ్య అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. నగదు రహిత హెల్త్ కార్డులు ఇచ్చి కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులకు నష్టం జరిగితే పరిహారం చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇష్టారాజ్యంగా బోరుబావుల తవ్వకం



కొడంగల్‌లో వేస్తున్న బోరు

కొడంగల్: నియోజకవర్గంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా బోరుబావులను తవ్వుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోరు డ్రిల్లింగ్ చేయాలంటే రెవెన్యూ, అటవీ, గ్రామ, మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలి. అయితే వీటిని పట్టించుకోకుండా బోరుబండ్ల యజమానులు రాత్రికి రాత్రి వచ్చి బోర్లు వేస్తున్నారు. నీళ్లు పడితే ఏ సమస్య ఉండదు. నీళ్లు పడకపోతే తవ్విన రంధ్రాలను అలాగే వదిలేసి వెళ్తున్నారు. దీంతో చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగి చిన్నారులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల బోరుబావుల తవ్వకం పెరగిందనే ఆరోపణలు వస్తున్నాయి. భూగర్భ జలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని విద్యావంతులు అంటున్నారు.

మూడు రోజుల పసికందు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్న కుటుంబీకులు
- పీఎస్‌లో తండ్రి ఫిర్యాదు
- వివరాలు సేకరించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

అనంతగిరి: మూడు రోజుల పసికందు మృతి చెందిన ఘటన ఆదివారం వికారాబాద్‌లోని మహావీర్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పసికందు మృతి చెందిందని కుటుంబీకులు ఆరోపించారు. వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్‌కు చెందిన ప్రసాద్ భార్య కల్పన ఈనెల 9న పట్టణంలోని మహావీర్ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈనెల 11న పసికందు కొంత ఇబ్బందిగా కనిపించడంతో గమనించిన తల్లిదండ్రులు వెంటనే డాక్టర్లకు చెప్పారు. డాక్టర్ వచ్చి బాబు బాగానే ఉన్నాడని సూచించి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం వేళ పసికందు కదలకపోగా అక్కడున్న వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అరగంట అనంతరం డాక్టర్ వచ్చి చూడగా, అక్కడ అత్యవసరాల పరికరాల విషయంలో కాసేపు ఆలస్యం కావడంతో అప్పటికే పసికందు మృత్యువాతపడ్డాడని కుటుంబీకులు రోదిస్తూ తెలిపారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే పసికందు చనిపోయాడని తండ్రి ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే వికారాబాద్ టౌన్ సీఐ శీను ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. జిల్లా వైద్యాధికారులకు సైతం సమాచారం అందడంతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవీందర్ ఆస్పత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. పసికందు మృతిచెందిన విషయంలో వైద్యాధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్‌నాయక్ డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా వైద్యాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.



మృతిచెందిన పసికందు

ధర మిలమిల.. శనగలు గలగల

- జోరుగా కొనుగోళ్లు
- నావంద్గి సొసైటీలో 4,552 బస్తాల సేకరణ
- తూకాల కోసం మరో వెయ్యి బస్తాలు..
- క్యూఆర్ కోడ్ స్లిప్‌ల కొరతతో ఆలస్యం

బషీరాబాద్: నావంద్గి సొసైటీలో నెల రోజులుగా శనగల కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. మార్క్‌ఫెడ్ క్వింటాలుకు రూ.5,335 మద్దతు ధర చెల్లిస్తోంది. ఈ ధర బయటి మార్కెట్ కంటే ఎక్కువగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి రైతులు ముందుకు వస్తున్నారు. తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల గ్రామాల నుంచి రైతులు భారీగా శనగల బస్తాలను నావంద్గి సొసైటీకి తరలిస్తున్నారు. ఇప్పటికే 4,552 బస్తాల శనగలు కొనుగోలు చేసిన అధికారులు మరో వెయ్యి బస్తాల వరకు సొసైటీ ఆవరణలో తూకాల కోసం నిల్వ ఉన్నాయి. ఇదిలా ఉండగా పొరుగున ఉన్న కర్ణాటకలో శనగల ధరలు తక్కువగా ఉండటంతో అక్కడి రైతులు కూడా శనగలు తీసుకువస్తున్నారు. స్థానిక రైతుల భూముల మీద టోకెన్లు తీసుకొని అక్రమంగా విక్రయిస్తున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు.

క్యూఆర్ కోడ్ స్లిప్‌ల కొరత

తూకం వేసిన శనగల బస్తాలను క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్లిప్‌తో కుడుతున్నారు. అయితే ఇప్పటికే మార్క్‌ఫెడ్ ఇచ్చిన స్లిప్‌లు అయిపోవడంతో తూకాలు వేయడంలో ఆలస్యం జరుగుతోంది. దీంతో అధికారులు ప్రత్యామ్నాయంగా స్టెన్సిలింగ్ ప్లేట్‌తో సంచులు కుడుతున్నారు. మరో వెయ్యి బస్తాలు నిల్వ ఉండగా ఇంకా రైతుల నుంచి భారీగా శనగలు వస్తూనే ఉన్నాయి.

నేటికీ జమకాని డబ్బులు

జిల్లాలో మూడు శనగ కొనుగోలు కేంద్రాల్లో నావంద్గి ఒకటి. గత నెల 8 నుంచి కొనుగోళ్లు చేస్తున్నా నేటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదు. అయితే 4,500 మంది రైతులు పంటకు సంబంధించి డాక్యుమెంట్స్ ఇచ్చినా కేవలం75 మంది రైతుల ఖాతాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగతా రైతుల వివరాలు నమోదు చేయకపోవడంతో డబ్బులు ఎప్పుడు పడుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గతంలో తూకాల్లో జరిగిన మోసాలతో రైతులు కేంద్రంలోనే కాపలా ఉంటున్నారు. ఇదిలా ఉంటే సోమవారం నాటికి రైతుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని సీఈఓ బందెప్ప తెలిపారు.



నావంద్గి సొసైటీలో శనగ బస్తాలు

అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్

కాంగ్రెస్ నేత ప్రసాద్‌కుమార్

అనంతగిరి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణం కొత్రెపల్లిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వాడల్లో తిరిగి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇదివరకు చేపట్టిన సంక్షేమ పథకాలను, అధికారంలోకి వస్తే చేపట్టబోయే వాటిని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వంట గ్యాస్‌ను రూ.500లకే అందిస్తామన్నారు. వరంగల్ డిక్లరేషన్ తప్పకుండా అమలు పరుస్తామన్నారు. అసైన్‌మెంట్ భూముల విషయంలో రైతులకు అన్ని హక్కులు కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ తన కుటుంబీకుల కోసం పడుతున్న ఆరాటం.. ప్రజలపై చూపడంలేదని ఆరోపించారు. ప్రజాసంక్షేమం పట్టడం లేదన్నారు. బంగారు తెలంగాణ చేస్తాడనుకుంటే తన కుటుంబాన్ని మాత్రమే బంగారు మయం చేసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేశారన్నారు. సీఎం కేసీఆర్ తన కూతురు కోసం క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయడం విడ్డూరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేదలకు ఆర్థికభారం మోపుతూ కార్పొరేట్‌లకు లాభం చేస్తోందన్నారు. ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఎమ్మెల్యే వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, కౌన్సిలర్ మురళీ, వేణుగోపాల్‌రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

బాల్యానికి మూడుముళ్లు

- ఏటా రెట్టింపు అవుతున్న బాల్య వివాహాలు
- అధికారులు అడ్డుకుంటున్నా ఫలితం శూన్యం

అడ్డుకున్న బాల్య వివాహాలు..

2018–19	146
2019–20	132
2020–21	232
2021–22	247
2022–23	102

వికారాబాద్ అర్బన్: బాల్య వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా అక్కడక్కడా గుట్టుగా కొనసాగుతూనే ఉన్నాయి. భారం తగ్గించుకోవాలన్న ఉద్దేశం.. సమాజంలో జరుగుతున్న ఘటనలతో బాల్యవివాహాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు మంచి సంబంధం వచ్చిందని, కట్నకానుకలు లేకుండా అల్లుడు దొరుకుతున్నాడని, అన్నింటికి మంచి ఆడపిల్లంటే అభద్రతా భావం, టీనేజ్‌లో ప్రేమ వంటివి బాల్య వివాహాలకు కారణంగా చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా జిల్లాలో ఎక్కడో ఒక చోట బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. 2018 నుంచి 2023 ఫిబ్రవరి వరకు జిల్లాలో అధికారులు 859 బాల్య వివాహాలను అడ్డుకున్నా సుమారు 320 వరకు వివాహాలు జరిగినట్లు సమాచారం. కరోనా నుంచి బాల్య వివాహాలు రెట్టింపు అయినట్లు తెలుస్తోంది.

ఈ మండలాల్లో అధికం..

జిల్లాలోని బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కుల్కచర్ల, పరిగి, కొడంగల్, పెద్దేముల్ మండలాల్లో బాల్య వివాహాలు నమోదు ఎక్కువగా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మండలాల్లో మారుమూల గ్రామాలతో పాటు, ఎక్కువగా గిరిజన తండాలు ఉండటం ఓ కారణంగా చెబుతున్నారు. మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి వంటి మండలాల్లో కూడా గుట్టుగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. మైనార్టీ వయస్సులోనే పెళ్లి పెటాకులు అవుతున్న సందర్భాలు ఉన్నాయి. మరోవైపు చిన్నవయస్సులోనే పిల్లలకు జన్మనిస్తుండటంతో పలు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. పురిటి సమయంలోనే కొందరు తల్లులు అసువులు బాస్తున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ లైన్ ప్రొటెక్షన్, రెవెన్యూ, పోలీస్ శాఖలు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. బాల్య వివాహం ఆపిన తరువాత బాల్య వివాహం చేయబోమని తల్లిదండ్రుల నుండి హామీపత్రం తీసుకుంటున్నారు. కానీ ఆ తరువాత పర్యవేక్షణ లోపిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. హామీపత్రం రాసి ఇస్తున్న తల్లిదండ్రులు కొన్ని రోజుల తరువాత గుట్టుచప్పుడు కాకుండా పెళ్లిళ్లు చేస్తున్నారు.

అందుబాటులో హెల్ప్‌లైన్ నంబర్లు

బాల్య వివాహాలను ఆపేందుకు ప్రభుత్వం హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. పెళ్లి జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే చాలు అధికారులు వచ్చి బాల్య వివాహాన్ని అడ్డుకొని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తారు. చైల్డ్‌లైన్ నెంబర్ 1098, పోలీస్ 100, సఖి సెంటర్ 181కు ఫోన్‌చేస్తే వెంటనే అధికారులు స్పందిస్తారు. పెళ్లి పెద్ద, పురోహితుడు, వివాహానికి హాజరైన బంధువులు, స్నేహితులు, కుటుంబ పెద్దలపై కేసు నమోదు చేస్తారు. ఏటా పెద్ద ఎత్తున బాల్య వివాహాలు అడ్డుకుంటున్నా రహస్యంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. కారణం సరైన పర్యవేక్షణ లేక పోవడమే. పాటు, సర్పంచ్, అంగన్‌వాడీ టీచర్ , పంచాయతీ సెక్రటరీల సహకారం ఉంటుందనే ఆరోపణలున్నాయి. బాల్య వివాహం విషయం పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.



క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



పూజలకు హాజరైన భక్తులు

పరిగి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని షిరిడీ సాయి ధ్యాన మందిరంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా వారు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం

కుల్కచర్ల: ఆలయాల అభివృద్ధికి డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అందజేస్తున్న సాయం అభినందనీయమని పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పాటి అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన చౌడాపూర్ మండల పరిధిలోని గోగ్యానాయక్ తండాలో నిర్మిస్తున్న గురుదత్త, మందిపల్ ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క ఆలయానికి రూ.50వేల చొప్పున రామ్మోహన్‌రెడ్డి అందజేసిన విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహనాయక్, వెంకటయ్య, శివరాం, సాయి, గోపాల్, సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మోమిన్‌పేట: ఎనిమిది మంది పేకాటరాయుళ్లను ఆదివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ విజయ్‌ప్రకాశ్ తెలిపారు. మండల పరిధిలోని మేకవనంపల్లి శివారులో పేకాట ఆడుతుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారి నుంచి ఒక ఆటో, ఆరు బైకులు, 8సెల్ ఫోన్లు, రూ.14,570ల నగదును స్వాధీనం చేసుకున్నామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. వారందరిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనం సీజ్

ఆమనగల్లు: హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి కోళ్ల వ్యర్థాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. పట్టణంలో ఆదివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వాహనంలో కోళ్ల వ్యర్థాలున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ సతీశ్‌కుమార్‌ను ప్రశ్నించగా తాను కృష్ణ అనే వ్యక్తితో కలిసి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు కోళ్ల వ్యర్థాలను కొనుగోలు చేసి ఏపీలోని పలువురు చేపల పెంపకందారులకు విక్రయిస్తున్నామని చెప్పాడు. ఈ మేరకు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. కోళ్ల వ్యర్థాలను తిన్న చేపలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదకరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల వ్యర్థాలు విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్నవారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం రూరల్: కడుపునొప్పి భరించలేక ఓ వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. సీఐ రవికుమార్ తెలిపిన ప్రకారం.. బొల్లెద్దుల మౌనిక(29), లింగారెడ్డి దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి కుర్మల్‌గూడలోని ఎస్‌వీఆర్ హోమ్స్‌లో నివాసం ఉంటున్నారు. లింగారెడ్డి ఆర్మీలో రిటైర్డ్ అయ్యాడు. ప్రస్తుతం డీఆర్‌డీఓలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. మౌనిక కడుపునొప్పితో తరచూ బాధపడుతుండేది. అప్పుడప్పుడు దంపతుల మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్దలు సర్దిచెప్పడంతో మూడు నెలల క్రితం భర్త దగ్గరకు వచ్చింది. పిల్లలు బహదురపూరలోని అమ్మమ్మ దగ్గరే ఉంటున్నారు. ఆదివారం ఉదయం లింగారెడ్డి ఉద్యోగానికి వెళ్లాడు. ఆమెకు తీవ్ర కడుపునొప్పి రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఓటు హక్కును వినియోగించుకోండి

దోమ: ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ తెలిపారు. ఆదివారం ఎన్నికల సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మండల వ్యాప్తంగా 51 మంది టీచర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు.

144 సెక్షన్ అమలు

యాలాల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్‌ఐ అరవింద్‌కుమార్ తెలిపారు. యాలాల ఎన్నికల కేంద్రంలో మొత్తం 62 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సామగ్రితో చేరుకున్న సిబ్బంది

పెద్దేముల్: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్‌ఐ అన్వేశ్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఎస్‌ఐ, ఏఎస్‌ఐతో పాటు నలుగురు పీసీలు ఏఆర్ పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నారు.



తాండూరు పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

గుర్తింపు కార్డు తప్పనిసరి

మర్పల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో పోలింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ తులసీరామ్ తెలిపారు. మండలంలో 21 ఓట్లు ఉన్నాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఓటర్లు పోలింగ్ చీటీతో పాటు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

తాండూరు: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం రాత్రి సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. బ్యాలెట్ బాక్స్‌లతో పాటు బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు భద్రత కట్టుదిట్టం చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు.



ఎన్నికల సిబ్బందితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్

‘చలో వరంగల్’ను విజయవంతం చేయండి

విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్–82 జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి

అనంతగిరి: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14న తలపెట్టిన చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్–82 జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి పలుమార్లు కోరినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకటే సర్వీస్ రూల్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జమీల్, డివిజన్ అధ్యక్షుడు హమీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్, ఉపాధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.

సామాజిక సేవకు ఉత్తమ అవార్డులు

పూడూరు: సామాజిక సేవలకు గుర్తింపుగా మండల వాసులకు ఉత్తమ అవార్డులు వరించాయి. తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య, మన్నెగూడకు చెందిన ఆదిల్ గ్రూప్ చైర్మన్ సయ్యద్ ఆదిల్‌కు జాతీయ స్థాయి బెస్ట్ సర్వీస్ అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం తిరుపతిలోని గంధమనేని శివయ్యక్రిష్టారెడ్డి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ రాధాకృష్ణ, గద్దర్ చేతుల మీదుగా వారు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో విశేష సేవలు అందించిన తమను బహుజన సాహిత్య అకాడమీ వారు గుర్తించి అవార్డులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అవార్డుతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.



అవార్డు అందుకుంటున్న పెంటయ్య

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996–97 పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన చదువు, క్రమశిక్షణతోనే నేడు రాణిస్తున్నామని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, ఉపాధ్యాయులు మాణిక్‌ప్రభు, ఏసుదాసు, మల్లారెడ్డిలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. – ధారూరు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న 1996–97 బ్యాచ్ ధారూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

జోరుగా బెల్టు దందా

గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. వైన్స్ సమయం ముగిసాక బెల్టు షాపుల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. గొడవలు జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు.

- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- వైన్స్ బందున్న సమయాల్లో పెద్ద ఎత్తున విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

శంకర్‌పల్లి: మండల పరిధిలోని గ్రామాల్లో వెలిసిన బెల్టు షాపుల్లో మద్యం ఏరులై పారుతోంది. వైన్స్ బంద్ ఉన్న సమయాల్లో పెద్ద ఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతీ గ్రామంలో గల్లీకి ఒక బెల్ట్ షాప్ వెలిసింది. దీంతో యువత, కూలీలు, రైతులు మద్యానికి బానిసలవుతున్నారు. మండల పరిధిలోని 26 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో, తండాల్లో, మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపుల్లో, హోటల్స్‌లో మద్యం నిల్వ చేసుకుని మద్యం అక్రమ ధరలకు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముడుపులు తీసుకుని మిన్నకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



పేరుకే బంద్

మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, హనుమానగర్, సింగాపురం, రామంతపురం గేట్, పత్తేపురం, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ, చిన్న శంకర్‌పల్లి, సింగాపురం టవర్ తదితర ప్రాంతాలల్లో వైన్స్ షాపులు బంద్ ఉండే సమయాలల్లో పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా శనివారం సాయంత్రం నుంచి సోమవారం వరకు వైన్స్ మూసేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులు వైన్స్ షాపులకు సీజ్ వేశారు. కాగా షాపులు మూసివేయక ముందే బెల్టు షాపుల యాజమాన్యం బెల్టు షాపులకు రెండు రోజులకు సరిపడా మద్యం సరఫరా చేశారని సమాచారం. పేరుకు మాత్రం వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు సీజ్ చేశారని కానీ బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా లభ్యమవుతోందని ప్రజాప్రతినిధులు మండి పడుతున్నారు. బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికైనా అధికారలు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

చేపల వేటకు వెళ్లి.. శవమయ్యాడు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

మోమిన్‌పేట: చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్‌ఐ విజయ్‌ప్రకాశ్ తెలిపిన ప్రకారం.. మధ్యప్రదేశ్ బాలఘట్ జిల్లా భాయిహర్ గ్రామానికి చెందిన పప్పుసందే(30), భార్య యశ్వంత్ సమాలేలు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఓ కాంట్రాక్టర్ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే వారు. ఈ నెల 4న స్థానికంగా ఉన్న వాగులో చేపలు పట్టుకు వస్తానని పప్పుసందే భార్యకు చెప్పి వెళ్లాడు. ఎంతకు రాకపోయే సరికి, భార్య గతంలో కూడా పలుమార్లు స్వగ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండేవాడని ఈ నెల 11 వరకు వెచి చూసింది. బంధువులకు ఫోన్ చేసినా ఆచూకీ తెలియకపోవడంతో కొండపూర్ ఠాణాలో ఫిర్యాదు చేసింది.

వాగులో శవమై..

మోమిన్‌పేట మండల పరిధిలోని టేకులపల్లి సమీపంలో ఎర్రనితక్కువ వాగు చెరువులో గుర్తు తెలియని శవం లభించిందని శనివారం సాయంత్రం కొండాపూర్ పోలీసులకు సమాచారం వచ్చిందని, మృతదేహాన్ని మర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయమై పోలీసులు పప్పుసందే భార్య యశ్వంతికి సమాచారం ఇవ్వడంతో.. ఆమె ఆస్పత్రికి వెళ్లి అతను వేసుకున్న దుస్తులను పరిశీలించి తన భర్తనేని చెప్పింది. మృతిపై ఎలాంటి అనుమానం లేదని, మద్యం తాగే అలవాటు ఉందని, చేపలు పట్టడానికి వెళ్లి, చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో అటెండర్ మృతి

మల్కాపూర్ ఐసీఎల్ ఫ్యాక్టరీలో ఘటన

తాండూరు రూరల్: పని చేసే చోటే అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి సంఘటన మండల పరిధిలోని మల్కాపూర్ ద ఇండియా సిమెంట్ లిమిటెడ్ (ఐసీఎల్) ఫ్యాక్టరీలో ఆదివారం చోటు చేసుకుంది. కరన్‌కోట్ ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డి వివరాల ప్రకారం.. తాండూరు మండలం జినుగుర్తి గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మణ్(50) తాండూరు పట్టణం ఎన్టీఆర్ కాలనీలో భార్య, పిల్లలతో నివాసం ఉంటున్నారు. మల్కాపూర్ శివారులోని ఐసీఎల్ కర్మాగారంలో ఉన్న ఆస్పత్రిలో లక్ష్మణ్ 26 సంవత్సరాలుగా అటెండర్‌గా పని చేస్తున్నారు. శనివారం రాత్రి విధులు ముగించుకొని రాత్రి ఫ్యాక్టరీలో తనకు కేటాయించిన గదిలో నిద్రపోయాడు. ఆదివారం ఉదయం ఆస్పత్రికి మెడికల్ ఆఫీసర్ వచ్చారు. అటెండర్ లక్ష్మణ్ రాకపోవడంతో.. ఫోన్ చేయగా అటెండర్ స్పందిచలేదు. గదిలోకి వెళ్లి చూడగా లక్ష్మణ్ విగతజీవిగా పడున్నాడు. ఫ్యాక్టరీ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఎస్‌ఐ తన సిబ్బందితో ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించారు. మృతదేహన్ని తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం మృతుడి సొంతూరు జినుగుర్తికి తరలించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తులో ఉంది. ఇదిలా ఉండగా మృతుడి కుటుంబాన్ని సంస్థ యాజమాన్యం ఆదుకోవాలని సహోద్యోగులు, బంధువులు కోరుతున్నారు.



లక్ష్మణ్ మృతదేహం

బీఎస్పీతోనే పేదల అభివృద్ధి

పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగం

కేశంపేట: బీఎస్పీతోనే పేదల అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగం అన్నారు. మండల పరిధిలోని కాకునూర్‌లో ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని ఆదరించాలని కోరారు. పేదల ఓట్లతో అధికారంలో వచ్చి వారిపై రాజకీయం చేస్తూ ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. మన ఓటు మన రాజ్యం నినాదంతో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండా ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కోశాధికారి భీమయ్య, మల్లేశ్, చంద్రయ్య, శ్రీనివాస్, రమేశ్, నరేశ్, కృష్ణయ్య, జగదీశ్వర్, రియాజ్, రాంచంద్రయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



జెండా గద్దె ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న లింగం తదితరులు

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

అబ్దుల్లాపూర్‌మెట్: విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని సత్యం టెక్నో స్కూల్ చైర్మన్ గుజ్జ సత్యం, ప్రిన్సిపల్ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి పాఠశాల 12వ వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకురాలు విమలక్క, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, పీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, రాజేందర్ నాయకులు జనార్దన్, మల్లేశ్, రామలింగం, సురేశ్, పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్.కృష్ణయ్య, ఎల్.రమణలను సన్మానిస్తున్న సత్యం తదితరులు

వేర్వేరు చోట్ల ఇద్దరి బలవన్మరణం

నవాబుపేట: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి తాగిన మైకంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లకొండ గ్రామానికి చెందిన చాకలి నర్సింహులు(55) అనే రైతు.. తనకున్న రెండెకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన అతను.. శనివారం ఉదయం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. రాత్రి అయినా ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు వెతుకుతుండగా నర్సింహులు పొలం పక్కనే ఉన్న వేప చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, నలుగురు ఆడ పిల్లలు, ఓ కొడుకు ఉండగా.. వీరందరి పెళ్లిళ్లు అయ్యాయి. మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ భరత్ భూషణ్ తెలిపారు.

పెద్దేముల్ పీఎస్ పరిధిలో..

పెద్దేముల్: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పెద్దేముల్ పీఎస్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ నారాయణ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన పడాల నర్సింలు(38), బషీరాబాద్ మండలం నానాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మతో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. నర్సింలు మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవపడుతుండేవాడు. మధ్యాహ్నం 3గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని చూసి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసే వరకు మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీరశైవులంతా ఐక్యంగా ఉండాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాచప్ప తదితరులు

యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు రాచప్ప

బంట్వారం: వీరశైవులంతా ఐక్యంగా ముందుకు సాగి సమాజాన్ని బలోపేతం చేద్దామని వీరశైవ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కల్లపల్లి రాచప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వీరశైవ సమాజం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతీ గ్రామంలో బసవేశ్వర విగ్రహాలను ఏర్పాటు చేయాలని.. ఇందుకు సమాజం ప్రతినిధులంతా చొరవ తీసుకోవాలన్నారు. రాజకీయంగా వీరశైవుల ప్రాధాన్యత పెరగాలని పిలుపునిచ్చారు. వీరశైవ కులస్తులను బీసీ–ఎ గ్రూప్‌లో చేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో బసవేశ్వర భవన్ కట్టించేందుకు చొరవ తీసుకోవాలని సీఎం కేసీఆర్‌ను కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం ప్రతినిధులు గుండమల్ల కిశోర్, కోటి లింగం, సిద్ధి రాములుస్వామి, శివకుమార్, బిచ్చప్ప, వీరేశం, మల్లేశం, బంట్వారం మాజీ సర్పంచ్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ కౌసల్యకు విశిష్ట వనిత పురస్కారం

షాద్‌నగర్: ఉత్తమ సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను షాద్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య విశిష్ట వనితా పురస్కారాన్ని అందుకుంది. మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని ఇటికాల వీరయ్య ప్రజాపతి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న శాలివాహన మహిళలకు ఈ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కేజీవీ సరిత చేతుల మీదుగా కౌన్సిలర్ జూపల్లి కౌసల్య విశిష్ట వనితా పురస్కారాన్ని అందుకుంది.

సాక్షి
వికారాబాద్

సోమవారం । 13 । మార్చి । 2023



వీరశైవులంతా ఐక్యంగా ఉండాలి

వీరశైవులంతా ఐక్యంగా ఉండి సమాజాన్ని బలోపేతం చేయాలని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కల్లపల్లి రాచప్ప అన్నారు. 8లో▸



బండి సంజయ్‌ను అరెస్టు చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయాలని కౌన్సిలర్ మధుయాదవ్ డిమాండ్ చేశారు. 9లో▸



అసంపూర్తిగా ఆదర్శ వసతిగృహం

బంట్వారంలో మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నది. పనులు ముందుకు సాగడంలేదు. 9లో▸

న్యూస్‌రీల్

భయపడకండి.. అండగా ఉంటాం

మురళీకృష్ణగౌడ్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భరోసా



కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసిన మురళీకృష్ణగౌడ్

తాండూరు: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదారాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రిని రాష్ట్ర నేతలతో కలిసి మురళీకృష్ణగౌడ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళీకృష్ణగౌడ్‌ను అమిత్ షాకు పరిచయం చేశారు. మురళీపై ఇటీవల జరిగిన సంఘటనలపై హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అమిత్ షా స్పందించి 'మురళీకృష్ణాజీ దర్నేకా నహీహై.. బీజేపీ ఆప్ కా సాత్ హై' అంటూ భరోసా ఇచ్చారు.

విద్యారత్న అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్, రమేశ్‌బాబు

కొడంగల్: మండల పరిధిలో ఇద్దరు విద్యారత్న అవార్డులు అందుకున్నారు. ఏపీ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారత్న అవార్డులను ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరానికి గానూ విద్యారత్న జాతీయ నేషనల్ అవార్డులను స్వేరో జిల్లా అధికార ప్రతినిధి ఎరన్‌పల్లి శ్రీనివాస్, కొడంగల్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబు అందుకున్నారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే భావజాలంతో పనిచేసినందుకు ఈ అవార్డులను అందజేసినట్లు వారు తెలిపారు. అవార్డులు పొందిన వారిని పలువురు అభినందించారు.

కనులపండువగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం



ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

పరిగి: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో రేణుకా ఎల్లమ్మ కల్యాణం కనులపండువగా జరిగింది. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ పాండురంగాచారి ఆధ్వర్యంలో జాతీయ మహోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తితోనే ముక్తి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, జెడ్పీటీసీ హరిప్రియ, నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్‌రెడ్డి, వెంకటయ్య , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ బోధించేందుకు అతిథి అధ్యాపకులు (గెస్ట్ ఫ్యాకల్టీ) కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రకాశ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పీజీలో 55 శాతం ఉన్న వాళ్లు అర్హులని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఎంఫిల్, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. బోధన అనుభవం ఉన్నవాళ్లు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 17 వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు.

సర్వం సిద్ధం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడే

- ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం
- జిల్లా వ్యాప్తంగా 18 పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 1,936 మంది ఓటర్లు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్: ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి జరగనున్న ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి- మహబూబ్‌నగర్- హైదరాబాద్ పరిధిలోని ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం పోలింగ్ జరుగుతుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కలెక్టరేట్‌లో ఆదివారం ప్రిసైడింగ్ అధికారులకు, సిబ్బందికి సామగ్రి అందజేశారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్లారు. మిగతా ఎన్నికలన్నింటికీ పీఓలు, ఏపీఓలుగా ఉపాధ్యాయులు ఉండేవారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులే ఓటర్లు కావటంతో ఎన్నికల విధులు రెవెన్యూ, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ఇతర శాఖలకు అప్పగించారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకు పోలింగ్ జరుగనుంది. జిల్లాలో 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. మండలాల్లో ఒకటి చొప్పున, వికారాబాద్‌లో ఓటర్లు అధికంగా ఉన్నందున రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 1936 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి..

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ ఉద్యోగులను ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సందర్భంగా ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బందికి పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలు చేశారు. పోలింగ్ సమయంలో ఏవైనా సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారానే ఎన్నిక జరుగుతుందని చెప్పారు. సమావేశంలో డీఆర్‌ఓ అశోక్‌కుమార్, జెడ్పీ సీఈఓ జానకీరెడ్డి, డీపీఓ తరుణ్‌కుమార్, డీఈఓ రేణుక పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ

కలెక్టరేట్‌లోనే కౌంటర్లను ఏర్పాటుచేసి పోలింగ్ సామగ్రిని ఆదివారం అందజేశారు. అధికారులు, సిబ్బందికి ఇప్పటికే రెండుసార్లు శిక్షణ అందజేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం రాత్రివరకు సామగ్రిని తిరిగి ఇక్కడే అందజేసే విధంగా రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటుచేశారు. ఇక్కడి నుంచి పోలింగ్ సామగ్రిని హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ స్ట్రాంగ్‌రూంకు తరలిస్తారు.

భారీ బందోబస్తు

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. పోలింగ్ సామగ్రిని పోలీసు ఎస్కార్ట్‌తో ఆయా కేంద్రాలకు తరలించారు. ముగ్గురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, 18 మంది ఎస్‌ఐలు, 120 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. అదే విధంగా మొబైల్‌టీంలు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ టీంలను ఏర్పాటు చేశారు. ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్‌లు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తాయి. పోలీసు బందోబస్తును జిల్లా అడిషనల్ ఎస్పీ మురళీధర్ పర్యవేక్షిస్తున్నారు.

నేటి ప్రజావాణి రద్దు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో రెవెన్యూ, కలెక్టరేట్ యంత్రాంగం మొత్తం ఆ విధుల్లో పాల్గొననున్నారు. ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి ప్రకటించారు. వచ్చే వారం యథాతథంగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు.



ఎన్నికల విధులకు వెళ్తున్న ఉద్యోగులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ



బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల విధులకు తరలివెళ్తున్న సిబ్బంది

గందరగోళంగా ఓటరు జాబితా

వికారాబాద్ అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా గందరగోళంగా మారింది. దీంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రైవేటు డిగ్రీ, ఇంటర్మీడియెట్ కళాశాలలకు చెందిన చాలా మంది అధ్యాపకులు తమకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు ఉందని ఇన్నాళ్లు భావించారు. కానీ అత్యధిక మంది పేర్లు జాబితా నుంచి తొలగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విచిత్రమేమిటంటే ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తరఫున ఆయా సంఘాల నాయకులు వీరికి ఓటరు స్లిపులను సైతం పంపిణీ చేశారు. అధికారికంగా ఇచ్చిన ఓటరు జాబితాలో చాలా పేర్లు తొలగించారు. దీంతో అర్హులైన అధ్యాపకులు నిరాశకు గురయ్యారు. ఓట్ల తొలగింపుపై అధికారులు కనీస సమాచారం ఇవ్వకపోవడం తమ హక్కులకు భంగం కలిగించినట్లే నని అంటున్నారు. ఒకే డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది ఒకే ఫార్మెట్‌లో దరఖాస్తు చేసుకుంటే ఆరుగురి పేర్లు తొలగించి ఇద్దరికి ఓటు హక్కు కల్పించారని వాపోయారు. పొరపాటు జరిగి ఉంటే అందరివి తొలగించాలి కదా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఓటరు జాబితా తయారీలో అధికారులు పారదర్శకత పాటించలేదని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్రంలో 43 ఓట్లు కోల్పోయినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఓటరు జాబితాలో పేరు ఉన్న వాళ్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.



ప్రస్తుతం అధికారులు ఇచ్చిన ఓటరు జాబితాలో డిలీట్ చేసి ఉన్న పేరు

'హెల్త్ కార్డులు ఇవ్వాల్సిందే'

కొడంగల్: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం హెల్త్‌కార్డులు ఇవ్వాలని స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు ఐనన్‌పల్లి చిన్న వెంకటయ్య అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. నగదు రహిత హెల్త్ కార్డులు ఇచ్చి కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులకు నష్టం జరిగితే పరిహారం చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇష్టారాజ్యంగా బోరుబావుల తవ్వకం



కొడంగల్‌లో వేస్తున్న బోరు

కొడంగల్: నియోజకవర్గంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా బోరుబావులను తవ్వుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోరు డ్రిల్లింగ్ చేయాలంటే రెవెన్యూ, అటవీ, గ్రామ, మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలి. అయితే వీటిని పట్టించుకోకుండా బోరుబండ్ల యజమానులు రాత్రికి రాత్రి వచ్చి బోర్లు వేస్తున్నారు. నీళ్లు పడితే ఏ సమస్య ఉండదు. నీళ్లు పడకపోతే తవ్విన రంధ్రాలను అలాగే వదిలేసి వెళ్తున్నారు. దీంతో చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగి చిన్నారులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల బోరుబావుల తవ్వకం పెరగిందనే ఆరోపణలు వస్తున్నాయి. భూగర్భ జలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని విద్యావంతులు అంటున్నారు.

మూడు రోజుల పసికందు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్న కుటుంబీకులు
- పీఎస్‌లో తండ్రి ఫిర్యాదు
- వివరాలు సేకరించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

అనంతగిరి: మూడు రోజుల పసికందు మృతి చెందిన ఘటన ఆదివారం వికారాబాద్‌లోని మహావీర్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పసికందు మృతి చెందిందని కుటుంబీకులు ఆరోపించారు. వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్‌కు చెందిన ప్రసాద్ భార్య కల్పన ఈనెల 9న పట్టణంలోని మహావీర్ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈనెల 11న పసికందు కొంత ఇబ్బందిగా కనిపించడంతో గమనించిన తల్లిదండ్రులు వెంటనే డాక్టర్లకు చెప్పారు. డాక్టర్ వచ్చి బాబు బాగానే ఉన్నాడని సూచించి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం వేళ పసికందు కదలకపోగా అక్కడున్న వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అరగంట అనంతరం డాక్టర్ వచ్చి చూడగా, అక్కడ అత్యవసరాల పరికరాల విషయంలో కాసేపు ఆలస్యం కావడంతో అప్పటికే పసికందు మృత్యువాతపడ్డాడని కుటుంబీకులు రోదిస్తూ తెలిపారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే పసికందు చనిపోయాడని తండ్రి ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే వికారాబాద్ టౌన్ సీఐ శీను ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. జిల్లా వైద్యాధికారులకు సైతం సమాచారం అందడంతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవీందర్ ఆస్పత్రికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. పసికందు మృతిచెందిన విషయంలో వైద్యాధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్‌నాయక్ డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా వైద్యాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.



మృతిచెందిన పసికందు

ధర మిలమిల.. శనగలు గలగల

- జోరుగా కొనుగోళ్లు
- నావంద్గీ సొసైటీలో 4,552 బస్తాల సేకరణ
- తూకాల కోసం మరో వెయ్యి బస్తాలు..
- క్యూఆర్ కోడ్ స్లిప్‌ల కొరతతో ఆలస్యం

బషీరాబాద్: నావంద్గీ సొసైటీలో నెల రోజులుగా శనగల కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. మార్క్‌ఫెడ్ క్వింటాలుకు రూ.5,335 మద్దతు ధర చెల్లిస్తోంది. ఈ ధర బయటి మార్కెట్ కంటే ఎక్కువగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి రైతులు ముందుకు వస్తున్నారు. తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల గ్రామాల నుంచి రైతులు భారీగా శనగల బస్తాలను నావంద్గీ సొసైటీకి తరలిస్తున్నారు. ఇప్పటికే 4,552 బస్తాల శనగలు కొనుగోలు చేసిన అధికారులు మరో వెయ్యి బస్తాల వరకు సొసైటీ ఆవరణలో తూకాల కోసం నిల్వ ఉన్నాయి. ఇదిలా ఉండగా పొరుగున ఉన్న కర్ణాటకలో శనగల ధరలు తక్కువగా ఉండటంతో అక్కడి రైతులు కూడా శనగలు తీసుకువస్తున్నారు. స్థానిక రైతుల భూముల మీద టోకెన్లు తీసుకొని అక్రమంగా విక్రయిస్తున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు.

క్యూఆర్ కోడ్ స్లిప్‌ల కొరత

తూకం వేసిన శనగల బస్తాలను క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్లిప్‌తో కుడుతున్నారు. అయితే ఇప్పటికే మార్క్‌ఫెడ్ ఇచ్చిన స్లిప్‌లు అయిపోవడంతో తూకాలు వేయడంలో ఆలస్యం జరుగుతోంది. దీంతో అధికారులు ప్రత్యామ్నాయంగా స్టెన్సిలింగ్ ప్లేట్‌తో సంచులు కుడుతున్నారు. మరో వెయ్యి బస్తాలు నిల్వ ఉండగా ఇంకా రైతుల నుంచి భారీగా శనగలు వస్తూనే ఉన్నాయి.

నేటికీ జమకాని డబ్బులు

జిల్లాలో మూడు శనగ కొనుగోలు కేంద్రాల్లో నావంద్గీ ఒకటి. గత నెల 8 నుంచి కొనుగోళ్లు చేస్తున్నా నేటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదు. అయితే 4,500 మంది రైతులు పంటకు సంబంధించి డాక్యుమెంట్స్ ఇచ్చినా కేవలం75 మంది రైతుల ఖాతాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగతా రైతుల వివరాలు నమోదు చేయకపోవడంతో డబ్బులు ఎప్పుడు పడుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గతంలో తూకాల్లో జరిగిన మోసాలతో రైతులు కేంద్రంలోనే కాపలా ఉంటున్నారు. ఇదిలా ఉంటే సోమవారం నాటికి రైతుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని సీఈఓ బందెప్ప తెలిపారు.



నావంద్గీ సొసైటీలో శనగ బస్తాలు

అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్

కాంగ్రెస్ నేత ప్రసాద్‌కుమార్

అనంతగిరి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణం కొత్రెపల్లిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వాడల్లో తిరిగి ప్రజలతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇదివరకు చేపట్టిన సంక్షేమ పథకాలను, అధికారంలోకి వస్తే చేపట్టబోయే వాటిని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వంట గ్యాస్‌ను రూ.500లకే అందిస్తామన్నారు. వరంగల్ డిక్లరేషన్ తప్పకుండా అమలు పరుస్తామన్నారు. అసైన్‌మెంట్ భూముల విషయంలో రైతులకు అన్ని హక్కులు కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ తన కుటుంబీకుల కోసం పడుతున్న ఆరాటం.. ప్రజలపై చూపడంలేదని ఆరోపించారు. ప్రజాసంక్షేమం పట్టడం లేదన్నారు. బంగారు తెలంగాణ చేస్తాడనుకుంటే తన కుటుంబాన్ని మాత్రమే బంగారు మయం చేసుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేశారన్నారు. సీఎం కేసీఆర్ తన కూతురు కోసం క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయడం విడ్డూరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేదలకు ఆర్థికభారం మోపుతూ కార్పొరేట్‌లకు లాభం చేస్తోందన్నారు. ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఎమ్మెల్యే వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, కౌన్సిలర్ మురళీ, వేణుగోపాల్‌రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

బాల్యానికి మూడుముళ్లు

- ఏటా రెట్టింపు అవుతున్న బాల్య వివాహాలు
- అధికారులు అడ్డుకుంటున్నా ఫలితం శూన్యం

అడ్డుకున్న బాల్య వివాహాలు..	
2018–19	146
2019–20	132
2020–21	232
2021–22	247
2022–23	102

వికారాబాద్ అర్బన్: బాల్య వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా అక్కడక్కడా గుట్టుగా కొనసాగుతూనే ఉన్నాయి. భారం తగ్గించుకోవాలన్న ఉద్దేశం.. సమాజంలో జరుగుతున్న ఘటనలతో బాల్యవివాహాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు మంచి సంబంధం వచ్చిందని, కట్నకానుకలు లేకుండా అల్లుడు దొరుకుతున్నాడని, అన్నింటికి మంచి ఆడపిల్లంటే అభద్రతా భావం, టీనేజ్‌లో ప్రేమ వంటివి బాల్య వివాహాలకు కారణంగా చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా జిల్లాలో ఎక్కడో ఒక చోట బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. 2018 నుంచి 2023 ఫిబ్రవరి వరకు జిల్లాలో అధికారులు 859 బాల్య వివాహాలను అడ్డుకున్నా సుమారు 320 వరకు వివాహాలు జరిగినట్లు సమాచారం. కరోనా నుంచి బాల్య వివాహాలు రెట్టింపు అయినట్లు తెలుస్తోంది.

ఈ మండలాల్లో అధికం..

జిల్లాలోని బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కుల్కచర్ల, పరిగి, కొడంగల్, పెద్దేముల్ మండలాల్లో బాల్య వివాహాలు నమోదు ఎక్కువగా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మండలాల్లో మారుమూల గ్రామాలతో పాటు, ఎక్కువగా గిరిజన తండాలు ఉండటం ఓ కారణంగా చెబుతున్నారు. మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి వంటి మండలాల్లో కూడా గుట్టుగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. మైనార్టీ వయస్సులోనే పెళ్లి పెటాకులు అవుతున్న సందర్భాలు ఉన్నాయి. మరోవైపు చిన్నవయస్సులోనే పిల్లలకు జన్మనిస్తుండటంతో పలు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. పురిటి సమయంలోనే కొందరు తల్లులు అసువులు బాస్తున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ లైన్ ప్రొటెక్షన్, రెవెన్యూ, పోలీస్ శాఖలు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. బాల్య వివాహం ఆపిన తరువాత బాల్య వివాహం చేయబోమని తల్లిదండ్రుల నుండి హామీపత్రం తీసుకుంటున్నారు. కానీ ఆ తరువాత పర్యవేక్షణ లోపిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. హామీపత్రం రాసి ఇస్తున్న తల్లిదండ్రులు కొన్ని రోజుల తరువాత గుట్టుచప్పుడు కాకుండా పెళ్లిళ్లు చేస్తున్నారు.

అందుబాటులో హెల్ప్‌లైన్ నంబర్లు

బాల్య వివాహాలను ఆపేందుకు ప్రభుత్వం హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచింది. పెళ్లి జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే చాలు అధికారులు వచ్చి బాల్య వివాహాన్ని అడ్డుకొని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తారు. చైల్డ్‌లైన్ నెంబర్ 1098, పోలీస్ 100, సఖి సెంటర్ 181కు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందిస్తారు. పెళ్లి పెద్ద, పురోహితుడు, వివాహానికి హాజరైన బంధువులు, స్నేహితులు, కుటుంబ పెద్దలపై కేసు నమోదు చేస్తారు.

ఏటా పెద్ద ఎత్తున బాల్య వివాహాలు అడ్డుకుంటున్నా రహస్యంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. కారణం సరైన పర్యవేక్షణ లేక పోవడమే. పాటు, సర్పంచ్, అంగన్‌వాడీ టీచర్ , పంచాయతీ సెక్రటరీల సహకారం ఉంటుందనే ఆరోపణలున్నాయి. బాల్య వివాహం విషయం పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం.

